
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 10 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలి

### టిటిడి ఈవో జె. శ్యామల రావు




**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 10**

శ్రీవారి భక్తులకు సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించన సమయంలో పరిష్కరించాలని అధికారులను టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మాట్లాడుతూ, టిటిడి పరిధిలోని ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలోను, ప్రభుత్వ పరిధిలోని అంశాలపై వారితో చర్చించి అనుమతులు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ఫండ్ కేటాయింపులోను, ఇతర అలవెన్స్ ల చెల్లింపులోను అలసత్వం లేకుండా పరిష్కరించాలని కోరారు. నిబంధనల ప్రకారం పదోన్నతులు, బదిలీలు, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జీఎన్సీ, ఎస్వీ పూర్ హోమ్, కే.టీ, వినాయకనగర్, రామనగర్ ప్రాంతాలలోని టిటిడి క్వార్టర్స్ లలో డ్రైనేజీ సమస్యలు, భవనాల లీకేజీలు, విద్యుత్ తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్ల స్థలాలపై వివిధ శాఖల అనుమతులు విషయంలో సీనియర్ అధికారులతో కమిటీ వేసుకుని పరిష్కరించాలని సూచించారు. సదరు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు, ఇతర ఇంజనీరింగ్, మౌళిక సదుపాయాలపై టిటిడి ఉన్నతాధికారులు చర్చించాలన్నారు. దిగువ స్థాయిలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం సీనియర్ అధికారులు చర్చించి పరిష్కరించాలని, ప్రభుత్వ స్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టిటిడి అధికారులను ఈవో కోరారు ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సిఈ శ్రీ టివి సత్యనారాయణ, డిఎల్వో వరప్రసాద్ రావు, పలు శాఖల డిప్యూటీ ఈవోలు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

- గంజాయి బ్యాచ్‌కి అడ్డుకట్ట వేయాలి: సీఎం చంద్రబాబు
- వంద శాతం మార్పు కనిపించాలి
- మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలి
- నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు.



**అమరావతి**

గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయం లో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. వంద శాతం మార్పు కనిపించాలని ఆదేశించారు. అనం తపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి.. ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి - మిగతా3లో



## వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- పారదర్శక, అవినీతి రహిత, న్యాయబద్ధమైన, అధికారులకు స్వేచ్ఛ.. అన్నింటికి మించి సంక్షేమ పథకాలతో సమర్థవంతంగా గత వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగింది
- చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన మోసాలతోనే గడిచిపోయింది
- ఇచ్చిన హామీలేవీ అమలు చేయకపోగా.. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, జనాల దృష్టి మరలించేందుకు అలజడి సృష్టిస్తున్నారు.

## పల్లా సింహాచలం గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి లోకేష్

**అంకుశం ప్రతినిధివిశాఖపట్నం: జూన్ 10**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం గారికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. గత శనివారం ఆయన స్వర్గస్థులయ్యారు. నేడు ఉదయం విశాఖ సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్.. అక్కడ పల్లా సింహాచలం గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పల్లా సింహాచలం గారు మంచికి మారుపేరుగా నిలిచారని, విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను మంత్రి గుర్తుచేసుకున్నారు. పల్లా శ్రీనివాసరావు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పల్లా సింహాచలం గారి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీ భరత్, హోంమంత్రి వంగలపూడి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు పాటు ఉత్తరాంధ్ర ప్రాంత ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




# చిన్నపిల్లలు, మహిళలు బలహీనులపై ఎవరైనా దాడులు చేస్తే కఠిన చర్యలు

"అత్యాచారాలు, దాడులకు పాల్పడితే వారిని ఎవ్వరూ కాపాడలేరు."

రేంజ్ డీఐజీ డా. శెముషి,

**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం జూన్ 10**

అనంతపురం రేంజ్ పరిధిలోఇటీవలి రోజులలో అనంతపురం రేంజ్ పరిధిలో మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు మరియు దాడుల ఘటనలు పెరిగిపోతున్నాయని డీఐజీ డా. శెముషి, తీవ్రంగా తీసుకొని కఠినంగా వ్యవహరిస్తామని ఎంతటి పెద్దవారినైనా వదిలే సమస్య లేదని మహిళల రక్షణలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు ఇలాంటి పాశవిక ఘటనల్లో పాల్గొనేవారికి ప్రభుత్వ పథకాలు లేదా రాయితీలు ఇవ్వకుండా చూడాలని ప్రభుత్వం వద్దకు ప్రత్యేక సిఫారసు - మిగతా2లో



# జగన్ అదే తప్పు... మళ్లీ..మళ్లీ చేస్తున్నారా



**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# శభాష్ మాధవీలత...



**ఒంగోలు :** కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది.

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అధ్బుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, ఏఔజ నుంచి ః.ఎవఇష్ట్ర, ఔమి వరంగల్ నుంచి ఓ.ఎవఇష్ట్ర (గోల్డ్ మెడల్), ఎమి మద్రాస్ నుంచి ఖష్ట్ర.ఆ (2000) పూర్తి చేశారు. 2003 నుంచి ఎమోఇలో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ ాఇంఓలో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఎమోఇలో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్బుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

## చిన్నపిల్లలు, మహిళలు బలహీనులపై ఎవరైనా దాడులు చేస్తే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

చేస్తామన్నారు.అత్యాచారం మరియు దాడులు చేసే వ్యక్తులపై రౌడీషీట్లు తెరిచి, వారిని జిల్లా నుంచి స్థిరంగా వెలివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి నేరాల్లో పాల్గొనే వారిపై క్రిమినల్ కేసులు మాత్రమే కాకుండా, అవసరమైతే కౌన్సిలింగ్, మరియు కఠిన చర్యలు అమలు చేయడాన్ని కూడా ఉపేక్షించమన్నారు.కొంతమంది రౌడీషీటర్లు అమాయకులనుబెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. వారు ఎంత పెద్దవారైనా, ప్రభావవంతులైన వారైనా చట్టపరమైన చర్యలు తప్పక అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలి -

**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 10**

శ్రీవారి భక్తులకు సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించన సమయంలో పరిష్కరించాలని అధికారులను టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఈవో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మాట్లాడుతూ, టిటిడి పరిధిలోని ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలోను, ప్రభుత్వ పరిధిలోని అంశాలపై వారితో చర్చించి అనుమతులు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ఫండ్ కేటాయింపులోను, ఇతర అలవెన్స్ ల చెల్లింపులోను అలసత్వం లేకుండా పరిష్కరించాలని కోరారు. నిబంధనల ప్రకారం పదోన్నతులు, బదిలీలు, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జీఎన్సీ, ఎస్వీ పూర్ హోమ్, కే.టీ, వినాయకనగర్, రామనగర్ ప్రాంతాలలోని టిటిడి క్వార్టర్స్ లలో డ్రైనేజీ సమస్యలు, భవనాల లీకేజీలు, విద్యుత్ తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్ల స్థలాలపై వివిధ శాఖల అనుమతులు విషయంలో సీనియర్ అధికారులతో కమిటీ వేసుకుని పరిష్కరించాలని సూచించారు. సదరు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు, ఇతర ఇంజనీరింగ్, మౌళిక సదుపాయాలపై టిటిడి ఉన్నతాధికారులు చర్చించాలన్నారు. దిగువ స్థాయిలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం సీనియర్ అధికారులు చర్చించి పరిష్కరించాలని, ప్రభుత్వ స్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టిటిడి అధికారులను ఈవో కోరారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సిఈ శ్రీ టివి సత్యనారాయణ, డిఎల్వో వరప్రసాద్ రావు, పలు శాఖల డిప్యూటీ ఈవోలు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..

-మొదటిపేజీ తరువాయి

భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో.. గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని, దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. సీఎం నిర్వహించిన సమీక్షలో సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**స్పందించిన జాతీయ మహిళా కమిషన్**

అనంతపురం జిల్లాలో యువతి హత్యపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా తీసుకున్న కమిషన్.. హత్య ఘటనపై ఏం చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక పంపాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది.

## వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

**గుంటూరు:** ఏడాది కూటమి పాలనలో ఏపీలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాజాగా.. మహిళల గౌరవం పేరిట కూటమి నేతలు సాక్షి ఆఫీసులపై చేస్తున్న దాడులను, కొమ్మినేని అరెస్ట్ తదితర అంశాలను ఖండిస్తూ.. చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్‌లకు ఆయన చురకలంటించారు. పారదర్శక, అవినీతి రహిత, న్యాయబద్ధమైన, అధికారులకు స్వేచ్ఛ.. అన్నింటికి మించి సంక్షేమ పథకాలతో సమర్థవంతంగా గత వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన మోసాలతోనే గడిచిపోయింది. ఇచ్చిన హామీలేవీ అమలు చేయకపోగా.. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, జనాల దృష్టి మరలించేందుకు అలజడి సృష్టిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఎలాంటి వ్యాఖ్యలు చేయని సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయించారు. ఇది చట్టబద్ధంగా జరిగిన అరెస్ట్ కాదు.. రాజకీయ దురుద్దేశంతో జరిగిన అరెస్ట్. వాస్తవాలను వక్రీకరించి ఒక పథకం ప్రకారం సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడుతున్నారు. మహిళల గౌరవాన్ని రక్షిస్తున్నామన్న నినాదం వెనుక ఈ ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. సొంత ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించడం!. అలాంటప్పుడు ఇది నిజమైన మహిళా గౌరవ రక్షణా?. ఈ ఘటనలు వారి అసలైన వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయి. ప్రజల ముందు ఒక ప్రచారాన్ని నిర్మించుకుంటూ.. నిజమైన విలువలను మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నారని కింద వీడియోలు వెల్లడిస్తున్నాయి..

అమ్మాయిల వెంటపడమంటే ఊరుకుంటారా నా ఫ్యాన్స్. ఏమయ్యా.. ఊరుకోరు కదా. ఎళ్లి ముద్దైనా పెట్టాలి.. లేదా కడుపైనా చేసేయాలి అంతే.. అంతే కమిట్ అయిపోవాలి. ఏదో ఒకటి: నందమూరి బాలకృష్ణ ఏడాది కాలంలో 188 రేపులు, 15 హత్యాచారాలు ఇదేనా మహిళలకు రక్షణ కల్పించడం అంటే?. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరిమండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై టీడీపీ నేతలే అత్యాచారానికి పాల్పడడం.. లాంటి ఘటనలు తాజా నిదర్శనాలు. ఇదేనా వాళ్లు ప్రజలకు ఇచ్చిన హామీ?. ఇదేనా వాళ్లు కాపాడుతున్న మహిళా గౌరవం?.. వాళ్ల చేతలు, మాటలు.. పొంతన లేకుండా పోతోంది. మహిళల పట్ల వీరి వైఖరి సిగ్గుచేటు. మహిళల గౌరవాన్ని రక్షిస్తున్నామన్న వంకతో కక్షసాధింపు చర్యలు తీసుకోవడం అత్యంత దారుణమైన చర్య" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## రాజకీయాల్లోకి జూనియర్?

-మొదటిపేజీ తరువాయి

పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్

# గ్రామీణ బ్యాంకుల విలీనం - 'చైతన్య గోదావరి ఖాతాదారుల పాలిట శాపం'

## నిమ్మరాజు చలపతిరావు







**అంకుశం న్యూస్ విజయవాడ జూన్ 10:** ఎంకి పెళ్లి సుబ్బి చావుకి వచ్చిన చందంగా ఆంధ్రప్రదేశ్ లో గ్రామీణ బ్యాంకుల విలీనం చైతన్య గ్రామీణ బ్యాంకు కు చెందిన దాదాపు 25 లక్షల మంది ఖాతాదారుల పాలిట శాపం గా మారింది. వాస్తవానికి ఈ విలీనం వల్ల ఆ బ్యాంకు ఉద్యోగులకు వచ్చిన నష్టమేమీ లేదు.కొద్ది రోజుల క్రితం రాష్ట్రం లోని చైతన్య గోదావరి, ఆంధ్ర ప్రగతి, ఆంధ్ర గ్రామీణ వికాస్, సప్తగిరి ఈ నాలుగు గ్రామీణ బ్యాంకులు ఏపి గ్రామీణ బ్యాంకు గా అవతరించాయి. విలీనం రోజు వరకు ఒక్క చైతన్య గోదావరి లోనే అత్యధిక వడ్డీ రేటు ఉండేది. ఇతర జాతీయ గ్రామీణ బ్యాంకుల కంటే కూడా అధికంగా సీనియర్ సిటిజన్స్ కు 8.6 శాతం సాధారణం గా 8.1 శాతం ఏడాది కాల డిపాజిట్ పై ఉండేది. విస్తృత ప్రచారం వల్ల డిపాజిట్లు కూడా దాదాపు రూ 13 వేల కోట్లకు చేరాయి. ఇతర గ్రామీణ బ్యాంకులలో తక్కువ వడ్డీ ఉందంటూ వాటితో సమానంగా అదీ ఎలాంటి ప్రచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా అర్థ శాతం తగ్గించి సీనియర్ సిటిజన్స్ కు 8.1 శాతం సాధారణం గా 7.6 శాతం వడ్డీని అమలు చేయటం ప్రారంభించారు. దీని వల్ల పాత చైతన్య గోదావరి బ్యాంకుకు చెందిన డిపాజిట్ దారులు ఒక లక్ష రూపాయలకు ఏడాది కాలానికి కనీసం రూ. 500 నష్టపోతున్నారు. బ్యాంకుల జాతీయకరణ తరువాత జాతీయ బ్యాంకులు పల్లె వాసులకు అందుబాటులో ఉండాలన్న నాటి ప్రధాని దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ లక్ష్యం తో దేశం లో గ్రామీణ బ్యాంకుల వ్యవస్థ ఏర్పడింది. రాష్ట్రం లో తొలిగా 1983 లో తెనాలి కేంద్రంగా నాటి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు చైతన్య గ్రామీణ బ్యాంకు ను ప్రారంభించగా అక్కడ ఆంధ్రపత్రిక విలేఖరి గా ఉన్న తను ఆ బ్యాంకు పురోగతి కై పలు వార్తా కథనాలు రాసినట్లు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ఆపై ప్రధాన కార్యాలయం గుంటూరు కు మారటం.....ఉభయ గోదావరి జిల్లాలు కూడా చేరటంతో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు గా రూపాంతరం చెందింది.

# పుట్టపర్తి అభివృద్ధి కోసం పనిచేద్దాం

- ప్రజలకు ఉపయోగం లేని సమావేశాలు పెట్టడం ఎందుకు?
- అర్ధాంతరంగా కౌన్సిల్ సమావేశం రద్దు
- పుట్టపర్తి మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర క్లాస్
- సత్యసాయి బాబా 100 వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం
- పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం
- పుట్టపర్తి అభివృద్ధికి 1 కోటి రూపాయలు నిధులు ఇచ్చిన జాయ్ లూకాస్ జ్యూవెలరీ కంపెనీ ప్రతినిధులకు ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు .




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి : జూన్10 :** శ్రీ సత్య సాయి జిల్లాపుట్టపర్తి పట్టణాభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ,ప్రభుత్వ మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత మున్సిపల్ సమావేశాల్లో ప్రజల సమస్యలపై చర్చించిన అంశాలు పరిష్కారం కానప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడని సమావేశాలు పెట్టీ కాలాన్ని వృధా చేయడం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పొందుపరిచిన అజెండా అంశాలు తమకు తెలియకుండా పెట్టడం మంచిది కాదని పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా అజెండా పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పాలకవర్గం మెజార్టీ సభ్యుల అంగీకారం ప్రకారం కౌన్సిల్ సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతూ ఉండడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తో పాటు మున్సిపల్ పాలకవర్గం తీవ్ర అలసత్వం వల్ల పుట్టపర్తి అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని భావించామన్నారు. ఈ పాలకవర్గ అలసత్వంతో పాటు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత ఉందని సూచించారు. బాబా జయంతి వేడుకలకు సరైన ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు తదితర పనుల ఆమోదం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్లాలని మున్సిపల్ అధికారులకు , పాలకవర్గానికి సూచించారు. ఇకపై పుట్టపర్తి లోని ఆయా వార్డుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధుల ఆమోదంతోనే అభివృద్ధి పనులు అజెండాలో చేర్చాలని తెలిపారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన అంశాలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపై మున్సిపల్ ఇంజనీర్ స్వాతి ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి తిరిగి పునరావతమైతే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎక్కడ చూసినా అపరిశుభంగా ఉన్నాయని వీటి పనితీరు మెరుగుపరచాల్సిన బాధ్యత మున్సిపల్ కార్మికులపై ఉందన్నారు. వీటిపై పర్యవేక్షణ లోపించడం వల్ల పారిశుధ్యం పనులు సక్రమంగా అమలు కావడంలేదని ఇందుకు శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య బాధ్యత వహించాలని పేర్కొన్నారు. పుట్టపర్తి శానిటరీ ఇన్స్పెక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్రంగా మందలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప చౌదరి , లక్ష్మీపతి ,కౌన్సిలర్లు వెంకటరమణ ,నాగమణి ,జయప్ప , టిడిపి కౌన్సిలర్లు పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి ఒకేషనల్ కాలేజ్ విద్యార్థి కి ఎమ్మెల్యే చేతులు మీదుగా పురస్కారం

విద్యార్థి శ్రీదేవిని అభినందించిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 10:** మండపేట వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాల కు విద్యార్థిని పల్లల శ్రీదేవి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ పురస్కారానికి ఎంపికైంది. వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాల కు వరసగా ఈ ప్రతిభ పురస్కారం రావడం రెండవసారి. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రతిభ అవార్డు శ్రీదేవి సాధించింది. ఎల్ ఎం అండ్ డి డైరీ సైన్స్ లో వెయ్యి మార్కులకు 946 మార్కులతో ఈ ప్రతిభ పురస్కారం అందుకుంది. మెడల్ తో బాటు రూ 20 వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందుకుంది. ఈ నేపథ్యంలో మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విద్యార్థిని శ్రీదేవి నీ అభినందించారు. వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాల అధినేత కొనే వీర్రాజు ను అభినందించి ఉత్తమ ఫలితాలు మరిన్ని సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వెంకటేశ్వరరావు, కురసాల సత్యనారాయణ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి చక్రస్నానం





**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 10:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం చక్రస్నానం వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం పల్లకీపై స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం స్వామివారు ఊరేగింపుగా కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 8.00 - 9.30 గం.ల మధ్య స్నపనతిరుమంజనం అనంతరం వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. ఆ తరువాత టీటీడీ పరిపాలనా భవనం ఎదుట గల పి.ఆర్.తోటకు వేంచేశారు. సాయంత్రం 4.30 - 6.00 గంటల మధ్య శ్రీవారి ఉభయ నాంచారులతో బంగారు తిరుచ్చి నందు చక్రత్తాళ్వార్ చక్రపల్లకీలో ఊరేగింపుగా పి.ఆర్.గార్డెన్స్ నుండి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయానికి వేంచేస్తారు. అనంతరం రాత్రి 07.00 - 8.30 గం.ల మధ్య శ్రీవారి ఉభయ నాంచారులతో బంగారు తిరుచ్చినందు చక్రత్తాళ్వార్ లతో నాలుగు మాఢ వీధులలో ఊరేగింపుగా శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 8.40 - 9.30 గం.ల మధ్య ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంతో శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఇతర అధికార ప్రముఖులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ల






**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 10:** కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో బీసీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణతో ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 10 :**యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని అశోక్ నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతిరోజు జిల్లా స్థాయిలో యోగా కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా ఆసనాలు, యోగా ఎస్సే, పోస్టర్లు, యోగా పెయింటింగ్, క్విజ్, గ్రూప్ యోగా, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం, సాంగ్, తదితర విభాగాలలో యోగాపై కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని, ఇందులో జూనియర్, యువత, సీనియర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు కురిసే అవకాశం

- : ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 10 :** అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఉమ్మడి జిల్లాల ప్రజలంతా సరైన జాగ్రత్తలు తీసుకుని అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నల్లమిల్లి మూలారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 10:** అనపర్తి 11కి బిక్కవోలు అంబేద్కర్ కి జరిగిన మ్యాచ్ లో అనపర్తి 11 విజయం సాధించింది. విజయం సాధించిందిన క్రీడాకారులకు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని స్పాన్సర్ పీరారామచంద్రపురానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సేవా దుర్పరుడు క్రీడలను ప్రోత్సహించే నల్లమిల్లి సాయి రామా రెడ్డి(షోరూంసాయి) చేతుల మీదగా మొమెంటు సబ్బెళ్ళ శివరామరెడ్డి(అనపర్తి 11) కి అందజేశారు.

# అనంతలో కదం తొక్కిన వైసిపి మహిళలు






**మహిళలకు రక్షణ కరువైంది**
**బోయగిరిజమ్మ జిల్లా పరిషత్ చైర్మన్**

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 10:** మహిళలకు రక్షణ కరువైందని మహిళల మీద గత ఏడాదిగా దాడులు దౌర్జన్యాలు వేధింపులు, హత్యలు పెరిగిపోయాయని ప్రభుత్వం మహిళా లపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మహిళలకు అన్యాయం చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరి జమ్మ అన్నారు. రాష్ట్ర వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం వద్ద, జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు రాజ్యంగా రచయిత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించి, నల్ల బ్యాడ్జీలు ధరించి విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించారని, కానీ రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రోజు రోజుకు భద్రత కరువైందని, దీనికి కూటమి ప్రభుత్వం భాద్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏదైనా ప్రజా సంక్షేమం కోసం పాలన సాగించాలని, అలాంటిది ప్రస్తుతము రాష్ట్రంలో మహిళల రక్షణ అగమ్యగోచరంగా ఉందని, ఆడపిల్లల తల్లితండ్రులు పిల్లలను బయటకు పంపడానికి ఆలోచించే దుస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వం పూర్తి భాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శ్రీమతి మంగమ్మ అనంతపురము నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు శ్రీమతి వాసంతి సాహిత్య మరియు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## యోగాను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలి

**జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప**

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 10:** ప్రతి ఒక్కరూ యోగాను వారి వారి దైనందిక జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుని నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవితాన్ని గడపడానికి ప్రయత్నం చేయాలని ఉమ్మడి అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు. నెల 21 న నిర్వహించనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి. ఆదేశాల మేరకు నగర శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి ఎన్ సీ సీ క్యాంప్ లో మంగళవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. యోగాంధ్ర ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్ స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి, ఆరోగ్యకర దేశాభివృద్ధికి సోపానంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ క్యాంపెయిన్ ను గత నెల 21 నుండి చేపట్టి ఈ నెల 21 న ముగుస్తుందని, ఇందులో భాగంగా జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి యోగాంధ్ర పై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి. జారీ చేసిన షెడ్యూలు ప్రకారం మంగళవారం ఉదయం బ్రాహ్మణ పల్లిలో ఉన్న 6 ఆంధ్ర గర్ల్స్ ఎన్ సీ సీ బెటాలియన్ కల్నల్ రోడ్రిగ్స్ అనుమతితో, నోడల్ అధికారి డీఎంహెచ్ఓ డా. ఈ. బి. దేవి, యోగా మాస్టర్ల సహకారంతో దాదాపు 350 మంది ఎన్ సీ సీ బాలికలు, ఎన్ సీ సీ ఆర్మీ అధికారులు, మాజీ సైనికులకు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పి. తిమ్మప్ప అన్నారు. అనంతరం, బ్రహ్మకుమారీస్ యోగా మాస్టర్ రఘునాథ్, స్వామి వివేకానంద యోగా కేంద్రం యోగా మాస్టర్ ఎం.రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన యోగాంధ్ర ఆసనాలు, ప్రాణాయామ, ధ్యానం కార్యక్రమంలో 350 మంది మాజీ సైనికులు, ఎన్ సీ సీ బాలికల క్యాడెట్స్ , జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, కల్నల్ రోడ్రిగ్స్,డిఎంహెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఎన్ సీ సీ అధికారులు కెప్టెన్ శారద, సంగీత శశికళ, లెఫ్టినెంట్ జైను బేగం, తోట నాగేంద్ర ప్రసాద్, కూడేరు మెడికల్ ఆఫీసర్ డా. ఉషా , సైనిక సంక్షేమం కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా , అనిల్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గంగాధర్, ఆయుష్ శాఖ సిబ్బంది లాల్యా నాయక్, తదితరులు పాల్గొని యోగాసనాలు వేసి యోగాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.




## రాష్ట్ర, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా బ్లాక్ హెల్త్ యూనిట్, తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం.





**గ్రామీణ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.**
**డయాగ్నోస్టిక్ పరికరాల కొనుగోలు ద్వారా వైద్య సేవల మెరుగుదల.**
**ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా, సమర్థవంతంగా సేవలందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను...**
**మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 10:** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రెండు ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండల కేంద్రంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్, తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 168 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మంజూరయ్యాయి అని, ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకంగా రెండు యూనిట్లను కేటాయించడం ప్రభుత్వ బాధ్యతాయుతమైన దృక్పథానికి నిదర్శనమన్నారు. అలాగే, ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందించేందుకు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించబడింది అని తెలిపారు. ఈ కార్యాలయం ద్వారా ప్రజల ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని, రెవెన్యూలో పారదర్శకత మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గత వైసీపీ పాలనను విమర్శిస్తూ వైసిపి ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,600 మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, త్వరలో మరో ఎనిమిది వేలు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నదని వారు తెలిపారు. తదుపరి రాష్ట్రంలోని వైద్య సంస్థల్లో ఉపయోగించే డయోగ్నస్టిక్ సామాగ్రిలో 3200 ఐటమ్స్, అందులో ఆరు సిటీ స్కానర్లు కూడా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కర్నూలులో 24 కోట్ల వ్యయంతో లీ నాక్స్ పరికరం సహాయంతో స్టేట్ క్యాన్సర్ సెంటర్లు ప్రారంభించడం ద్వారా క్యాన్సర్ చికిత్సలు ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విలేజ్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి 3,336 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమాలు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాగుతున్నాయని తెలిపారు. తదుపరి తాడిమర్రి మండల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా వారు వివరించారు. తాడిమర్రి బాలుర వసతి గృహ మరమ్మత్తులకు 14 లక్షలు నిధులు, వేసవి ప్రణాళికలో భాగంగా మండలంలో 10 కొత్త బోర్లు వేశామని, మూడు కోట్ల వ్యయంతో 87 సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగిందని, 9.5 కోట్లు చిత్రావతి జలాశయం ముంపు బాధితులకు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే శివంపల్లి దినదరి గ్రామాలలో ఆరు ప్లాంట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధర్మవరం నియోజకవర్గం నా కుటుంబం లాంటిదని వారు స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా సమర్థవంతంగా సేవలు అందించేందుకు నేను సర్వదా మీకు సేవలు అందిస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయడమే నా ధ్యేయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, డి ఎం ఎల్ హెచ్ ఓ.. ఫై రోజు బేగం, ఆర్డీవో మహేష్, తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రంగారావు, సల్మాన్, డాక్టర్లు హరిత, గోవర్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌస్ మొద్దిన్



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 10:** ఎంతోమంది క్యాన్సర్ బాధితుల ప్రాణాలు నిలుపుతూ, తన తండ్రి గౌరవ మర్యాదలను కాపాడుతున్న నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని జిరాయతీ గౌస్ మొద్దిన్ పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని బాలకృష్ణ నివాసంలో కలిసి అనంతపురం బాలకృష్ణ అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున అఖండ2 టీజర్ ద్వారా అభిమానులకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చారని తెలిపారు. తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని నటనలోను, రాజకీయంలోనూ శైలిలో ముందుకెళ్తున్నారన్నారు. పద్మభూషణ్, అంతర్జాతీయ ఎన్టీఆర్ నేషనల్ అవార్డులను అందుకున్నారన్నారు. ఆయన ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గౌస్ మోద్దిన్ ఆకాంక్షించారు.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు





**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 10:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో స్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 – 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 04 – 4.30 గం.ల మధ్య కళ్యాణ మండపానికి శ్రీవారు వేంచేపు చేశారు. సాయంత్రం 4.30 – 6.30 గం.ల మధ్య శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవం జరుగుతుంది. మంగళవారం రాత్రి 07.00 గం.లకు సర్వభూపాల వాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## మండపేట పట్టణంలో పలు ప్రజా పరిపాలన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 10:** మండపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం ప్రారంభోత్సవాలు చేశారు. మండపేట పురపాలక సంఘ సాధారణ నిధులు రూ.19.00 లక్షలతో 14వ వార్డు తెనుకుల వీధి నందు నిర్మించిన బి.సి కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం 19వ వార్డు వల్లూరి వారి వీధి నందు ఉన్నటువంటి డొక్కా సీతమ్మ మహిళా స్వశక్తి భవనం నందు రూ.43.87 లక్షలతో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, ఆయా వార్డు టీడీపీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, డ్వాక్రా మహిళలు, తదితర్లు పాల్గొన్నారు.